
చిగురుమామిడి : గునుకులపల్లిలో బతుకమ్మ ఎత్తుకున్న హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్ కుమార్


జమ్మికుంట : వావిలాల ప్రచారంలో మాట్లాడుతున్న హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి


కరీంనగర్ రూరల్ : చేగుర్తిలో జెండాలతో యువకులు


గొల్లపల్లి: రాఘవపట్నం ప్రజాఆశీర్వాద యాత్రలో ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు


చొప్పదండిలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

# గడపగడపకూ..

## ప్రచారాన్ని హోరెత్తిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

- దూసుకుపోతున్న గులాబీ శ్రేణులు ● కరీంనగర్‌లో మంత్రి గంగుల విస్తృత ప్రచారం
- చొప్పదండిలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ● చిగురుమామిడిలో ఎమ్మెల్యే సతీశ్ కుమార్
- హుజూరాబాద్‌లో పాడి కౌశిక్‌రెడ్డి ప్రచారం ● నీరాజనం పడుతున్న జనాలు


సుల్తానాబాద్‌రూరల్ : వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి


కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి ప్రచారంలో డప్పు కొడుతున్న కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్


రాయికల్: ఇటిక్యాలలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్

కరీంనగర్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకున్నది. ప్రత్యర్థి పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించడంతో పాటు బీ ఫాంలు ఇవ్వడంతో అభ్యర్థులు గ్రామ గ్రామాన, వాడ వాడనా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ దూసుకెళ్తున్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖల మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ఇప్పటికే అనేక చోట్ల ప్రచారం నిర్వహించారు. శనివారం కరీంనగర్ మండలంలోని చేగుర్తి, నల్లగుంటపల్లిలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు మంత్రికి బ్రహ్మ రథం పట్టారు. అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి మంత్రి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం కరీంనగర్‌లోని పద్మనాయక కల్యాణ మండపంలో భవన నిర్మాణ కార్మికులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు కరీంనగర్‌లోని పలు డివిజన్లలోనూ విస్తృత ప్రచారం నిర్వహించారు.

➲ చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ శనివారం చొప్పదండి పట్టణంలోని పలు డివిజన్లలో విస్తృతంగా ప్రచారం చేశారు. గంగాధర మండలం మధురానగర్‌లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ తనయుడు ప్రతీక్ రావు, ఎమ్మెల్యే తనయుడు దీక్షిత్ బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. మరోపక్క రామడుగు మండల కేంద్రంలో రవిశంకర్ సతీమణి దీవెన కూడా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సాయంత్రం చొప్పదండిలో ఎమ్మెల్యే రవిశంకర్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

➲ చిగురుమామిడి మండలంలోని నవాబుపేట, గాగిరెడ్డిపల్లి, బొల్లోనిపల్లి, బరిగెలపల్లి, గునుకుపల్లి, ఓగులాపూర్, ఇందుర్తి, లంబాడిపల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ ఉదయం నుంచి రాత్రి వరకు విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి మద్దతు తెలిపారు. సైదాపూర్ మండలంలోని అమ్మనగుర్తిలో సతీశ్‌కుమార్‌కు మద్దతుగా హన్మకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కూడా ఇంటింటా ప్రచారం చేశారు.

➲ జమ్మికుంట మండలం నగురం, నాగారం, వావిలాల, పాపక్కపల్లి గ్రామాల్లో హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం హుజూరాబాద్ మండలంలోని శాలపల్లి–ఇందిరానగర్, చెల్పూర్, రాజాపల్లి గ్రామాల్లోనూ ప్రచారం చేశారు. ఆయన సతీమణి శాలినీరెడ్డి కూడా హుజూరాబాద్‌లోని పలు వార్డులు, వ్యాపార కూడళ్లలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

➲ మానకొండూర్ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌ను మరోసారి గెలిపించాలని కోరుతూ తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం మండలాల్లోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.


చేగుర్తి ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ జెండాలతో కళాకారులు నృత్యం చేస్తున్న వృద్ధురాలు


సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల పట్టణంలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా నినదిస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు


సిరిసిల్ల రూరల్: మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు నేతలు






కరీంనగర్ రూరల్: చేగుర్తి ప్రచారంలో కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్, నాయకులు


కోనరావుపేట : వెంకట్రావుపేట గ్రామంలో వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థికి స్వాగతం పలుకుతున్న మహిళలు


మంథని : బోయినిపేటలో ర్యాలీగా వస్తున్న మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్


కరీంనగర్ మండలం చేగుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి గంగులకు స్వాగతం పలుకుతున్న మహిళలు


కోల్‌సిటీ : గోదావరిఖని ఎల్‌బీ నగర్‌లో ప్రచారం చేస్తున్న నగర పాలక కో ఆప్షన్ తస్నీం భాను, మహిళలు


పెద్దపల్లి టౌన్: ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి